AP 4PG 24 02 2025 MONDAY qxp_Layout 1 23-02-2025 09:24 PM Page 1

విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం శ్రీ సత్యసాయి 5
సోమవారం 24 - 02 - 2025

# లైనింగ్ పనులు అడ్డుకోవడానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు

- హంద్రీనీవా లైనింగ్ పనులు జరిగితే మన పని గోవింద.
- తెదేపా చేస్తున్న అనాలోచితి నిర్ణయాలను రైతులు గమనిస్తున్నారు
- పార్టీలకతీతంగా రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు.
- హెచ్ ఎన్ ఎస్ ఎస్ లైనింగ్ పనుల అడ్డుకట్ట వేయడానికి
- గ్రామాల్లో తిరుగుతూ రైతులతో కలిసి ఉద్యమిస్తాం
- హంద్రీనీవా కాలవ వెంబడే రానున్న రోజుల్లో పాదయాత్ర కూడా చేపడతాం
- ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి పనులను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తాం..
- ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఉద్యమాలు
- రైతులతో కలిసి కాలువ లైనింగ్ పనులను అడ్డుకుంటాం..!



ఆత్మకూరు, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదివారం రోజున అందరికీ ఒక పరివాహక ప్రాంత రైతులతో సమావేశమై హెచ్ ఎన్ ఎస్ ఎస్ లైనింగ్ పనుల ద్వారా వారి లక్షల ఎకరాల రైతుల భూములు బీడుగా మార్చుడానికి కూటమి ప్రభుత్వం తీవ్రంగా ప్రశ్నిస్తోందని లైనింగ్ పనులు అడ్డుకోవాల్సి సమయం వచ్చిందని ప్రజలకు వివరించారు. దేశంలో రైతు బాగుంటేనే పదిమందికి అన్నం పుడుతుంది. అలాంటి హంద్రీనీవా లైనింగ్ పనులతో పరివాహక ప్రాంత రైతు బతుకుపై బండ వేయాలని చూస్తున్న ప్రభుత్వ వైఖరిని అడ్డుకుందామని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే వైసీపీ నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లి, ఓబులంపల్లి గ్రామాల్లో పర్యటించి రైతులకు తో మాట్లాడారు. హంద్రీనీవా కాలవ రాకముందు ఉన్న భూగర్భ జలాలు, కాలువ వచ్చిన తర్వాత పెరిగిన భూగర్భ జలాలు మీరే పరిశీలించి ఉంటారు. అప్పట్లో బోరు వేస్తే ఎన్ని అడుగుల్లో నీళ్లు పడేవో ఇప్పుడు ఎన్ని అడుగుల్లో నీళ్లు పడుతున్నాయో ఒక్కసారి గమనించండి. కాలువ లైనింగ్ చేస్తే మాత్రం మళ్లీ కాలువ రాకముందు ఏ విధంగా ఉండేదో అవే పరిస్థితులు దాపురిసాయి.

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వారు చెప్పిన సూపర్-6 పథకాలు అమలు చేయలేదు. రైతులకు సాయం చేయలేదు.అయినా మనకి బాధ లేదు. చివరికు రైతుల నోట్లో మట్టి కొట్టే కార్యక్రమానికి పూనుకుంటున్నారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అడ్డుకొని తీరాలి.ఈరోజు హంద్రీనీవా కాలువకు అరడుగు మందంతో కాంక్రీట్ లైనింగ్ వేస్తే ఒక్క చుక్క నీరు కూడా భూములకి ఇంకే పరిస్థితి ఉండదు. అలాంటప్పుడు భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి బోర్లన్నీ ఎండిపోతాయి. కాలువ కింద ఉన్న భూములన్నీ బీళ్ళుగా మారే ప్రమాద పరిస్థితి వస్తుంది. చెన్నేకొత్తపల్లి మండలంలో 20 వేల ఎకరాల వరకు హంద్రీనీవా కాలవ కింద సాగు చేసుకుంటున్నారు. వీరందరికీ దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హక్కులు కల్పించారు. గత ప్రభుత్వంలో దేవరకొండ రిజర్వాయర్ కు అనుమతులు ఇచ్చారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హక్కులు కల్పించారు. అయితే నిర్మాణం చేపట్టలేకపోయాం. మనకు నష్టం కలిగే పనులు మాత్రం చేయలేదు.అదే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత లైనింగ్ పనులు చేయాలని నిర్ణయించారు. ఒక్కసారి లైనింగ్ పనులు చేయించినామో మన పని గోవిందా!. చిత్తూరు జిల్లాకు నీళ్లు తీసుకుపోయేందుకు చంద్రబాబు ఈ లైనింగ్ పనులు చేయిస్తున్నారు. ఈ పనులు జరిగితే జిల్లాలోని ఎమ్మెల్యేలకు 100 కోట్ల వరకు కమిషన్ వస్తుంది.వాస్తవానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఈ సమస్య వచ్చింది. అనంతపురం నుంచి చిత్తూరు జిల్లాకు నీళ్లు తీసుకుపోయే విషయంపై సుదీర్ఘంగా చర్చించి చివరకు కడప జిల్లా గండికోట నుంచి చిత్తూరు జిల్లాకు నీళ్లు తీసుకుపోయేందుకు 3000 కోట్లతో ఒక కొత్త పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ స్కీం పనులు దాదాపు 75% పూర్తయ్యాయి. తక్కిన పనులు పూర్తయితే మనకంటే కూడా చిత్తూరు జిల్లాకు ఎక్కువ నీళ్లు తీసుకుపోయే వీలుంటుంది. కానీ జగన్ తీసుకొచ్చిన స్కీమును నేను పూర్తి చేస్తే అది జగన్మోహన్ రెడ్డికే పేరు వస్తుందని ఆలోచనతో చంద్రబాబు మన జిల్లా రైతుల నోట్లో మట్టి కొడుతూ కాలువలో లైనింగ్ వేయించి నీళ్లు తీసుకుపోవాలని చూస్తున్నారు.రైతులు అప్రవత్తమయ్యారు. పార్టీలకతీతంగా ముందుకు వస్తున్నారు. ఇది రైతులందరి సమస్య అనేది అర్థమైంది. ఇదే విషయాన్ని గ్రామాల్లో తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నాం. రానున్న రోజుల్లో పాదయాత్ర కూడా చేస్తాం. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి పనుల అడ్డుకునేందుకు ప్రయత్నిస్తాం, హంద్రీనీవా లైనింగ్ పనులు అడ్డుకునేందుకు రైతులే స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న సందర్భంగా రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి కాలువ లైనింగ్ పనులను అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు

# కడప లో జరుగుతున్నటువంటి ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభ



ఆత్మకూరు, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధులుగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున తో పాటు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి చెన్నప్ప యాదవ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాముడు యాదవ్ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు కౌలు జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్లపాళ్ల రామకృష్ణ రైతు సంఘం నాయకులు నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.ఈ మహా సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరయ్య అధ్యక్షతన వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలిండియా రైతు సంఘం కార్యదర్శి రావులు వెంకయ్య, అధ్యక్షులు రామచంద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి ప్రసాద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.కాటమయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జములయ్య, సమక్షంలో మహా సభలు విజయవంతంగా జరిగాయి. కరువు పీడిత రాయలసీమ నీటి అవసరాలు - ప్రాజెక్టుల పూర్తికి నిధులు,నికర జలాల ఆవశ్యకత,అంత: రాష్ట్ర నీటి వివాదాలు - పాలక ప్రభుత్వాల వైఖరి- పరిష్కార మార్గాలు - భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ లపైన ,ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందాలనే ఉద్దేశం తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతన్నా మీ వెంటే మేమంతా అంటూ రైతాంగ రక్షణకై సాగినట్టు వంటి ఈ మహాసభలు కడప నగరంలో విజయవంతంగా జరిగాయి ఈ మహాసభలలో అనంతపురం జిల్లా నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నీళ్లపాల రామకృష్ణ ,వీటి. రామాంజనేయులు, లను ఈసందర్భంగా ఎంపిక చేయడం జరిగినది.

# మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం ఎఫెక్ట్

- రుద్రంపేట పంచాయతీలో మారిన విద్యుత్ లైన్లు
- విద్యుత్ సమస్య ఉందంటూ ఎమ్మెల్యే దగ్గుపాటికి తెలిపిన టిడిపి నాయకులు, స్థానికులు
- లైన్లు మార్చాలంటూ విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు
- రెండు రోజులుగా చురుగ్గా సాగుతున్న పనులు





అనంతపురం, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)

అనంతపురం మీ ఇంటికి- మీ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు వేగంగా పరిష్కారం కనిపిస్తోంది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నారు. అక్కడ ఆయన దృష్టికి వచ్చిన సమస్యల్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా రుద్రంపేట పంచాయతీలో ఆయన మీ ఇంటికి -మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీల్లో గత కొన్నేళ్లుగా నెలకొన్న విద్యుత్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తరచూ ఇక్కడ విద్యుత్ సమస్య వస్తోందని, లో ఓల్టేజ్ ఉందన్నారు. ఆది లక్ష్మి విల్లాస్ ప్రాంతంలో విద్యుత్ లైనింగ్ లేదని చెప్పారు. దీంతో వెంటనే విద్యుత్ శాఖ అధికారులను పిలిచి ఎందుకు ఇలాంటి సమస్య ఉందని ఆరా తీశారు. ఇక్కడ 100కెవి కెపాసిటీ ట్రాన్స్ఫార్మర్స్ ఉన్నాయని వీటిని పెంచాల్సి ఉంటుందని చెప్పారు. వెంటనే ఆయన విద్యుత్ శాఖ ఎస్ఈతో ఫోన్ లో మాట్లాడారు. కాలనీలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే లైన్లు మార్చాలని చెప్పారు. ఎమ్మెల్యే ఆదేశాలతో విద్యుత్ శాఖ సిబ్బంది రెండు రోజుల నుంచి ఇక్కడ లైనింగ్ పనులు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న 100కెవి కెపాసిటీ ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో 160కె.వి కెపాసిటీ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్ సౌకర్యం లేని కాలనీ కొత్త లైనింగ్ లాగారు. అంతే కాకుండా పంచాయితీకి పాత ట్రాన్స్ ఫార్మర్ల స్థానంలో నూతనంగా 12 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేశారు. అలాగే వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు. ఎమ్మెల్యే తమ కాలనీకి వచ్చిన సమయంలో సమస్యను చెపామని అయితే ఇంత వేగంగా స్పందిస్తారని అనుకోలేదని స్థానికులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మాటల మనిషి కాదని చేతల మనిషి అని అన్నారు. స్థానిక టీడీపీ నాయకులు మాట్లాడుతూ మీ ఇంటికి -మీ ఎమ్మెల్యే ద్వారా సమస్యలు ఏ విధంగా పరిష్కారం అవుతున్నాయో చెప్పేందుకు ఈ సంఘటనే ఉదారణ అని అన్నారు

# అనంతపురం జిల్లాలో నూతనంగా ప్రారంభం అయిన ఎన్ఆర్ఐ అమెరికన్ ప్రీ స్కూల్

అనంతపురం, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)

అనంతపురం పట్టణంలోని కళ్యాణదుర్గం రోడ్ నందు యన్. ఆర్. ఐ. విద్యాసంస్థల ఆధ్వర్యంలో యన్. ఆర్. ఐ.అమెరికన్ ప్రీ స్కూల్ ను ప్రారంభించిన యన్. ఆర్. ఐ. విద్యాసంస్థల ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి, ఎం.డి వెన్నపూస చంటి రెడ్డి, వైస్ ఛైర్మన్ దివ్యా రెడ్డి... ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నారై ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ రోజు అనంతపురం పట్టణంలో యన్. ఆర్. ఐ. జూనియర్ కళాశాలలు అగ్రగామిగా ముందుకు పోతున్న తరుణంలో, అదే స్థాయి ఉత్సాహంతో ఈ రోజు పట్టణంలో అత్యున్నత స్థాయి ప్రమాణాలతో ప్రీ స్కూల్ (ఏ. సి.క్యాంపస్ ) లను ప్రారంభిస్తున్నామని, ప్రీ - కెజి, ఎల్. కె. జి, యు. కె. జి మరియు డే - కేర్ సర్వీసెస్ ప్రారంభించామని, ఏ. సి.క్లాస్ రూం, ఇంటి దగ్గరకే తమ పిల్లలను దింపే విధంగా ట్రాన్స్పోర్టేషన్, బెంగళూరు నుండి ప్రీ - స్కూల్ టీచర్ లతో అత్యుత్తమ కేరింగ్ తో విద్యాబోధన



అందిస్తున్నామని తెలిపారు. కేవలం తరగతి గదికి ఇరువై మంది విద్యార్థులతో ఏప్రిల్ నుండి తరగతులు నిర్వహిస్తున్నామని తెలపడానికి గర్వకారణం చెందుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ వెన్నపూస సురేష్ రెడ్డి,డైరెక్టర్ అనూష రెడ్డి,యాజమాన్య ప్రతినిధులు వెంకటేష్, నవీనా రెడ్డి, శైలజ, వనజ, అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేష్,వివిధ బ్రాంచుల వైస్ ప్రిన్సిపాల్ లు అంబికా రెడ్డి, అపర్ణ రెడ్డి, రజనీష, శ్రీప్రియ రెడ్డి, విద్యా రెడ్డి, హర్షవర్ధిని మరియు సిబ్బంది పాల్గొన్నారు

# అమాంతంగా పెరిగిన చేపలు, మట్టన్ ధరలు

కూడేరు, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)

కూడేరు నందు చేపల ధరలు విపరీతంగా ఒకేసారి పెరిగిపోయాయి. కేజీ చేపలు 120 నుండి 150 రూపాయలకు చేరగా ఆదివారం చేపల ధరలు కేజీ రెండు వందల రూపాయలు ఒకేసారి పెంచేశారు, ఎందుకో ఒకేసారి అంత రేటు పెంచారు అన్న విషయాన్ని చేపల ప్రియులు అడగగా కోళ్లకు వ్యాధులు వచ్చాయి. చేపల రేటు అక్కడ పెంచారు. అంటూ విక్రయదారులు తెలియజేస్తున్నారు, చికెన్ ధరలు ఒక్క కేజీ 140 - 150 రూపాయలు దాకా ఉండగా చికెన్ ప్రియులు మాత్రం చికెన్ కల్లా మొగ్గ చూపడం లేదు, కావున ప్రభుత్వ అధికారులు నిరుపేద మాంసం ప్రియులకు



ఇబ్బంది లేకుండా సరసమైన ధరలకు మాంసం మటన్, చేపలు విక్రయించేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందని పలువురు మాంసము ప్రియులు వాపోతున్నారు.

# విస్తృతంగా తనిఖీలు చేపట్టండి.. అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టకు ఉక్కుపాదం మోపాలి..

పుట్టపర్తి, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)

జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ రోజు సాయంత్రం జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు చేపట్టారు. రోడ్లపై ఆకతాయిలు మహిళల పట్ల ఎవరైనా యూటీజింగ్ , చేసేవారిపై ప్రత్యేక దృష్టిసారించారు .ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు సూచనలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై పోలీసులు చర్యలు చేపట్టారు. రికార్డులు లేని వాహనాలకు చలానాల వేశారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కడ గ్యాంబ్లింగ్ మట్కా పేకాట వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. అక్రమ లిక్కర్ అక్రమ ఇసుక రవాణా, ప్రభుత్వ సంబంధించి పిడిఎస్ రైస్ వంటివి అక్రమ రవాణా జరగకుండా వాటిపై ప్రత్యేక దృష్టి సారించి అరికట్టే విధంగా ప్రత్యేక నిఘా ఉంచారు.ఇటువంటి వాటికి ఎవరు పాల్పడుతున్న అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారి ఆదేశాలతో జిల్లాల్లో పోలీసులు తగు చర్యలు చేపట్టారు. గ్రామాలను



సందర్శించి సైబర్ క్రైమ్ మహిళల పట్ల జరిగే నేరాలు చైన్ స్నాచింగ్ తదిత అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా రాత్రివేళలో ఊరి చివర ఉన్న శివార్లలో గస్తీలు చేపట్టాలని, హైవే ప్రాంతాలలో బైక్ రేసర్ పై ప్రత్యేక దృష్టి సారించారు ఎటువంటి చోరీలు జరగకుండా రాత్రివేళలో ముమ్మరంగా గస్తీలు చేపట్టే విధంగా ముందుకు వెళున్నారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి సాధించారు

# పలు వివాహాలు కు హాజరైన కోటి గంటి నబి రసూల్

తాడిపత్రి, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో బొజ్జయ్య ఫంక్షన్ హాల్ అనంతపురం రోడ్డు నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం గౌరవ అధ్యక్షులు తాటిచెర్ల బాబయ్య కుమారుడు వివాహానికి మరియు పద్మావతి ఫంక్షన్ హాల్ పుట్లూరు రోడ్డు నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం కార్యవర్గ సభ్యులు ముస్ కిన్ వలి వారి కుమార్తె వివాహానికి విచ్చేసిన సమాచార హక్కు చట్టం పరిరక్షణ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ మరియు నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం గౌరవ అధ్యక్షులు కోటి గంటి నబి ర-



సూల్ నూర్ భాషా నాయకు లు కార్యవర్గ సభ్యులు బంధుమిత్రులుపాల్గొన్నారు

AP 4PG 24 02 2025 MONDAY qxp_Layout 1 23-02-2025 09:24 PM Page 2




## రైతు బడి అగ్రి షోలో పాల్గొన్న కోనుప్పలపాడు రైతులు



యాడికి, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)
కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు బడి అగ్రి షో కార్యక్రమాన్ని అనంతపురం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి యాడికి మండలం కోనుప్పలపాడు రైతులు పాల్గొన్నారు. ఈ షోలో 300 కంపెనీలకు చెందిన 700 వ్యవసాయ అధునాతన పరికరాలను రైతు బడి అగ్రి షో కార్యక్రమంలో సందర్శించడానికి కోనుప్పలపాడు గ్రామ పంచాయతీ రైతులను క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి తన సొంత ఖర్చుతో బస్సును ఏర్పాటు చేసి రైతు బడి అగ్రి షోకు రైతులను పంపించారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి అధునాతన పరికరాలతో వ్యవసాయం పెద్ద స్థాయిలో కోనుప్పలపాడు పంచాయతీలో సాగు చేసేలా పరిసర ప్రాంతాల రైతులకు తమ వంతుగా కృషి చేస్తానని తెలిపారు

## అమృత అదృశ్యంపై కేసు నమోదు



ఉరవకొండ, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)
మండల పరిధిలోని రాకెట్ల గ్రామానికి చెందిన పూజారి అమృత ఆదివారం నుంచి కనిపించడం లేదు. అమృత తల్లి పూజారి లక్ష్మి ఫిర్యాదు మేరకు ఉరవకొండ పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ జనార్ధన నాయుడు తెలిపారు
అమృత గురించిన ఆచూకీ సమాచారం ఎవరికైనా తెలిస్తే ఉరవకొండ సిఐఎస్ఐ నెంబర్లకు:9440108514,9440740876 లకు సమాచారం అందివ్వాలని పోలీసులు కోరారు.

## 9న శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి మహారథోత్సవం.
## - అట్టహాసంగా గోడపత్రికల విడుదల



ఉరవకొండ, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)
ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాలలో సుప్రసిద్ధిగాంచిన శ్రీ కరిబసవ స్వామి గవి మఠ సంస్థానంలో మార్చి 3వ తేదీ నుంచి 11వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికలను కర్ణాటక రాష్ట్రంలోని తుంకూర్ లో విడుదల చేశారు.

- 770 మఠాలకు ఉరవకొండ సంస్థానం మూలమఠం. ఆంధ్ర కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. భక్తులకు బ్రహ్మోత్సవ సమాచారం అందించే దిశగా జగద్గురు చన్నబసవ రాజేంద్ర స్వామి చేతులమీదుగా ఆనవాయితీగా విడుదల చేశారు. కర్ణాటకలోని తుంకూరులో జగద్గురు నివాసమఠములో బ్రహ్మోత్సవ వేడుకల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ క్రమంలో జగద్గురు చేతులమీదుగా ఉరవకొండ సహాయ కమిషనర్ రాణి, మఠ సహాయకులు రాజన్న గౌడ్, ఆదోని చౌకి మఠాధిపతి రాయచోటి సిబ్బంది గుగ్గిళ్ళ గోపి, ఏళ్ల నారాయణస్వామి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవ వేడుకల గోడ పత్రికల విడుదలకు ఉరవకొండ మఠాధిపతి డాక్టర్ కరి బసవ రాజేంద్ర స్వామిని విస్మరించారు. గత కొంతకాలంగా ఆయనను వేడుకల ఆహ్వానానికి పిలవకపోవడంతో భక్తుల్లో సర్వత్రా ఆందోళన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- బ్రహ్మోత్సవ వివరాలు ఇలా ఉన్నాయి
- మార్చి 4వ తేదీ మంగళవారం కంకణ ధారణ
- మార్చి 5వ తేదీ బుధవారం నాగాభరణ ఉత్సవం
- మార్చి 6వ తేదీ గురువారం నెమలి వాహన ఉత్సవం
- మార్చి 7వ తేదీ శుక్రవారం జగద్గురువును బూదగవి నుంచి ఉరవకొండ సంస్థానానికి అడ్డ పల్లకిలో ఊరేగింపు
- మార్చి 8వ తేదీ శనివారం మహా గణారాధన, రాత్రికి బసవేశ్వర వాహనోత్సవం.
- మార్చి 9వ తేదీ ఆదివారం జగద్గురు చంద్రమౌళీశ్వర స్వామి మహా
- మార్చి 10 తో సోమవారం లంక దహనం
- మార్చి 11వ తేదీ మంగళవారం అశ్వవాహనోత్సవం అనంతరం వసంతోత్సవ వేడుకలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి..

## పురాతనవిగ్రహాలుప్రతిష్టాపనజ



శింగనమల, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)
సింగనమల.మండల పరిధిలోని నాగులగుడ్డం గ్రామ సమీపంలో వెలసిన ఆతి పురాతన ఆంజనేయ స్వామి, శివలింగం, నాగుల ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల లోపల పునః ప్రతిష్ట కార్యక్రమం, నిర్వహిస్తున్నామని అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని , ఈ దైవ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రజలందరూ విరివిగా పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వాముల వారి కృపకు పాత్రులై స్వాములవారి ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు,

## బాధితున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



రాప్తాడు, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు మండల గ్రామానికి చెందిన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిరుతల నాగేంద్ర గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకొని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గం సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి,చిరుతల నాగేంద్ర నివాసానికి వెళ్లి పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు.









## ఈ లడ్డూ రోజుకోకటి తిన్నారంటే మీ సమస్యలన్నీ దూరం

మహిళలు ఆలివ్ విత్తనాలు ఎందుకు తినాలి?

ఆలివ్ గింజల్లో ఫైబర్, ప్రోటీన్ పుష్కలంగా ఉంటాయి. గ్రెలిన్ అని పిలిచే ఆకలి హార్మోన్లను అణచివేసేందుకు సహాయపడతాయి. సంతృప్తిని కలిగిస్తాయి. ఈ విత్తనఆలౌ తీసుకోవడం వల్ల జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జీవక్రియ, మలబద్ధకం సమస్యకి చికిత్సలో సహాయపడతాయి. ఆలివ్ విత్తనాలు తీసుకుంటే మహిళల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.
ఆలివ్ లడ్డూలు
మహిళలు ప్రతిరోజు ఒక ఆలివ్ విత్తనాలతో చేసిన లడ్డూ తింటే మంచిది. రక్తహీనత సమస్య నుంచి బయట పడొచ్చు. ఈ లడ్డుని ఇంట్లోనే చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు.

కావాల్సిన పదార్థాలు, ఆలివ్ విత్తనాలు- ఒక కప్పు
తురిమిన కొబ్బరి- అరకప్పు, యాలకుల పొడి- అర టీ స్పూన్
బెల్లం పొడి- పావు టీ స్పూన్, బాదం రేకులు- జీడిపప్పు- అర కప్పు

తయారీ విధానం

ఆలివ్ విత్తనాలు నీటిలో బాగా నానబెట్టుకోవాలి. తర్వాత ఒక పాన్ తీసుకుని అందులో నానబెట్టిన ఆలివ్ గింజలు, బెల్లం, కొబ్బరి వేసి బాగా కలపాలి. మీడియం మంట మీద వాటిని ఉడికించుకోవాలి. అందులో తరిగి పెట్టుకన్న జీడిపప్పు, బాదం వేసుకుని కలుపుకోవాలి. చల్లారిన తర్వాత లడ్డూలు మాదిరిగా చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. అంతే చాలా సింపుల్ టేస్టీ గా ఉండే ఆలివ్ విత్తనాల లడ్డూలు రెడీ అయిపోయినట్టే. వీటిని ఒక గాలి చొరబడని కంటైనర్ లో పెట్టుకుని ఫ్రిజ్ లో నిల్వ చేసుకోవచ్చు.

## క్యాబేజీ తింటే బరువు తగ్గుతారా? ఏ వేళలో తింటే మంచిది?



క్యాబేజీ అంటే చాలా మందికి నచ్చదు. కారణం దాని నుంచి వచ్చే పచ్చి వాసన. కానీ ఇది తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, కాంపౌండ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి క్యాన్సర్ కారకాలని నిరోధించి శుభ్రపరుస్తాయి. బరువు తగ్గడానికి సహాయం చేస్తుంది. జీర్ణవ్యవస్థకి సరిగా ఉండేలా చేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీరం కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది.
బరువు తగ్గడంలో క్యాబేజీ ఎలా పని చేస్తుంది?

ఇందులో ఫైబర్, వాటర్ కంటెంట్ సమృద్ధిగా ఉంటుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. పొట్ట(గట్)ను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీవక్రియని మెరుగుపరిచి టాక్సిన్స్ ని బయటకి పంపేందుకు సహకరిస్తుంది. దీన్ని పులియబెట్టి తీసుకుంటే ప్రోబయోటిక్స్ ని పెంచుతుంది. ఇది గట్ ఆరోగ్యానికి మంచిది. ఒక కప్పు క్యాబేజీ తీసుకుంటే 33 కేలరీలు అందుతాయి. కొవ్వు అసలు ఉండదు. ఫైబర్ ఎక్కువగా ఉండటం పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉన్న అనుభూతి కలిగిస్తుంది. కొవ్వును రక్తంలో శోషించకుండా బయటకి తీస్తుంది. క్యాబేజీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. క్యాన్సర్ కణాల పురోగతిని నిరోధిస్తుంది.

ఎర్ర క్యాబేజీలోని యాంటీ ఆక్సిడెంట్లు ఆంథోసైనిన్లు ఏర్పడటాన్ని నెమ్మదిస్తాయి. ఇప్పటికే శరీరంలో ఉన్న క్యాన్సర్ కణాలని కూడా చంపుతుంది. క్యాబేజీలో ఉండే గ్లుటామైన్ అనే అమైనో యాసిడ్ బలమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏంజెట్ గా పనిచేస్తుంది. విటమిన్ కె ఉండటం వల్ల మెదడు ఆరోగ్యానికి మంచిది. క్యాబేజీలో దాదాపు 20 రకాల ఫ్లేవనాయిడ్లు, 15 ఫినాల్స్ ఉన్నాయని పరిశోధకులు వెల్లడించారు. ఇది కార్డియో వాస్కులర్ ప్రమాదాలని తగ్గిస్తుంది. కాల్షియం, పొటాషియం రక్తపోటుని నియంత్రించడంలో సహాయపడతాయి.
ఈ ముప్పు కూడా ఉంటుంది జాగ్రత్త

క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరుగుతుంది. సహజంగా పోషకాలని కోరుకునే మొక్క. బ్యాక్టీరియా, శిలీంధ్రాలు,ఇతర పరాన్నజీవులు ద్వారా సంక్రమణకి గురవుతుంది. అందుకే దీన్ని తీసుకునే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆయుర్వేదం ప్రకారం క్యాబేజీ తీసుకోవడం వాత, పిత్త, కఫాల్లో మార్పులు తీసుకొస్తుంది. క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరగడం వల్ల వాతాన్ని పెంచుతుంది. వాత తీవ్రతని తగ్గించడానికి ఆకుకూరలు మెత్తగా కోసి అందులో వేసుకుని తినొచ్చు. సుగంధ ద్రవ్యాలు, నూనెతో బాగా ఉడికించుకుని తీసుకోవచ్చు. శీతాకాలం, వసంతకాలంలో ఇది పిత్త, కఫ దోషాలని పెంచుతుంది. వాత సమస్య ఉన్న వాళ్ళు దీన్ని తింటే జీర్ణం కావడం కష్టం. వెనిగర్ తో పులియబెట్టి తీసుకుంటే మంచిది. థైరాయిడ్ హార్మోన్లు పనితీరుకి అంతరాయం కలిగిస్తుంది. హైపోథైరాయిడిజం ఉన్న వారు అసలు తినకపోవడమే మంచిది.

ఆరోగ్య ప్రయోజనాలు పొందటం కోసం క్యాబేజీ తక్కువగా తీసుకోవాలి. ఆకుకూరలు తినడం వల్ల పొట్ట ఉబ్బరం, పొత్తి కడుపు అసౌకర్యంగా ఉంటుంది. మితంగా తీసుకోవడం వల్ల వాతం పెరగకుండా ఉంటుంది. పిత్త సీజన్(సెప్టెంబర్-అక్టోబర్), కఫ సీజన్(మార్చి-ఏపిల్). ఈ సమయంలో పచ్చి క్యాబేజీ తీసుకోకుండా వండిన దాన్ని మాత్రమే తినాలి.

## వేసవిలో తియ్యటి పండ్లతో టేస్టీ ఐస్ క్రీములు ఇంట్లోనే చేసేయండిలా

వెనిల్లా, చాకొలెట్, బట్టర్ స్కాచ్... ఇలా రకరకాల ఐస్ క్రీములు బయట దొరుకుతాయి కదా, ఎప్పుడూ వాటినే తింటే బోరింగ్. ఇంట్లోనే తాజా పండ్లు ఐస్ క్రీములు తయారుచేసుకోండి. ఆరోగ్యకరం కూడా. మామిడి, కివీ, పుచ్చకాయలతో మూడు రకాల ఐస్ క్రీములు తయారు చేసుకోవచ్చు.

మ్యాంగో ఐస్ క్రీమ్
కావాల్సిన పదార్థాలు
కొబ్బరిపాలు - అరలీటరు
మామిడి పండు - ఒకటి
వెనిల్లా ఎసెన్స్ - ఒక స్పూను
మాపుల్ సిరప్ - అరకప్పు

తయారీ ఇలా
మామిడి పండ్లు గుజ్జును మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. దాన్ని తీసి ఒక గిన్నెలో వేయాలి. కొబ్బరిపాలు, వెనిల్లా ఎసెన్స్ వేసి బ్లెండర్లో బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మామిడి పండ్లు గుజ్జున గిన్నెలో వేసి బాగా గిలక్కొట్టాలి. మాపుల్ సిరప్‌ను కూడా మామిడి గుజ్జులో వేసి బాగా కలపాలి. ఐస్ క్రీమ్ మౌల్డ్ లో వీటిని వేయాలి. నాలుగ్గంటల పాటూ ఫ్రీజర్లో ఉంచితే మ్యాంగ్ ఐస్ క్రీమ్ రెడీ అయిపోతుంది.
..............................................

వాటర్ మెలన్ ఐస్ క్రీము
కావాల్సిన పదార్థాలు
పుచ్చకాయ - అర ముక్క
నిమ్మరసం - రెండు స్పూన్లు
చక్కెర - రుచికి సరిపడా

తయారీ ఇలా
పుచ్చకాయ గింజలను తీసి ముక్కలుగా చేసుకోవాలి. బ్లెండర్లో వేసి గుజ్జులా చేసుకోవాలి. ఆ గుజ్జును ఒక గిన్నెలో వేయాలి. ఆ గిన్నెలో చక్కెర పొడి, నిమ్మరసం కూడా వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ఐస్ క్రీమ్ మౌల్డ్‌లో వేసి ఫ్రీజర్లో పెట్టాలి. నాలుగ్గంటల తరువాత తీసి చూస్తే ఐస్ క్రీమ్ రెడీ.

..................
కివీ ఐస్ క్రీమ్

కావాల్సిన పదార్థాలు
కివీ పండ్లు -నాలుగు
చక్కెర - పావు కప్పు
క్రీమ్ - మూడు కప్పులు
వెనిల్లా ఎసెన్స్ - అర స్పూను

తయారీ ఇలా
కివీ పండ్ల బయటి పొరను తీసేసి చిన్న ముక్కలుగా కోసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి మెత్తటి పేస్టులా చేసుకోవాలి. ఒక గిన్నెలో చక్కెర, క్రీమ్, వెనిల్లా ఎసెన్స్ వేసి బాగా కలపాలి. హ్యాండ్ బ్లెండర్ తో బాగా విస్క్ చేయాలి. ఇప్పుడు దానిలో ముందుగు చేసి పెట్టుకున్న పేస్టును కలపాలి. బాగా కలిపాక ఒక ట్రేలో వేయాలి. ఆ ట్రేను ఫ్రీజర్లో ఏడు నుంచి ఎనిమిది గంటల పాటూ ఉంచితే కివీ ఐస్ క్రీమ్ రెడీ అయినట్టే.



## పొట్ట క్లీన్ అవ్వాలా? ఇవిగో చిట్కాలు

ఇది చిన్న, పెద్ద ప్రేగులను శుభ్రపరిచే పాత టెక్నిక్. దీన్ని ఖాళీ పొట్టతో ఉదయానే చేయాలి. ఇందుకోసం పది గ్లాసుల గోరువెచ్చని నీటిలో చిటికెడు ఉప్పు కలుపుకుని తాగేయాలి. ఈ నీటిని తీసుకునేటప్పుడు లోతైన శ్వాస తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ నీరు తాగాక సింపుల్‌గా ఉండే యోగసనాలు వేయాలి. ఇలా శారీరక శ్రమ చేయడం వల్ల పేగుల్లో కదలిక ఉంటుంది. పేగుల మూలల్లో ఉన్న వ్యర్థాలు కూడా మలం ద్వారా బయటికి పోతాయి.

పీచు ఆహారం
ఆహారంలో పీచు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. మసాలాలు, నూనెలు దట్టించిన ఆహారాన్ని రోజూ తినడం వల్ల పేగుల్లో వ్యర్థాలు చేరుతాయి. పీచు నిండిన కూరగాయలను ఉడికించి తినాలి. అలాగే పండ్లను అధికంగా తీసుకోవాలి. ఇవి కొన్నిరోజుల పాటూ తీసుకోవడం వల్ల పేగులు శుభ్రపడతాయి. ఆ సమయంలో మాంసం, తీపి, కారం, మసాలాలు వేసిన పదార్థాలు తినకూడదు.

హైడ్రేషన్‌జి
వ్యాధులను నయం చేయడానికి నీరు చాలా అవసరం. కాబట్టి దానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మీరు తినడానికి 30 నిమిషాల ముందు, భోజనానికి ఒక గంట తర్వాత ఒక గ్లాసు నీరు త్రాగాలి. అలా చేయడం వల్ల పేగు సరైన పనితీరు మెరుగుపడుతుంది. పేగులను డిటాక్స్ చేయాలంటే మజ్జిగ, నిమ్మరసం తాగాలి. ఇది శరీరానికి కావల్సినంత శక్తిని అందిస్తుంది, అదే సమయంలో పెద్ద పేగులను కూడా శుభ్రపరుస్తుంది.